విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 18 అక్టోబరు 2025   8 పేజీలు

రోడ్డెక్కాలంటే..
భయం..భయం

- ప్రమాద భరితంగా కర్నూల్ రహదారి
- చప్టాలపై భారీ గోతులు
- శిథిలావస్థలో చిన్నపాటి బ్రిడ్జిలు
- అయినా బరువులతో వెళ్తున్న వందలాది భారీ వాహనాలు
- నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకుంటున్న వైనం

విశాలాంధ్ర -ఒంగోలు :

ఒంగోలు కర్నూలు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. బ్రిటిష్ వారి హయాంలో నిర్మించిన బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నడిరోడ్డుపై గోతులు పడి ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. అయినా ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు. అధికారులు అప్పుడప్పుడు గోతులలో మట్టి పోసి చేతులు దులుపుకుంటున్నారు. ఒంగోలు కర్నూల్ రోడ్ లో ప్రతిరోజు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. కర్నూలు, మార్కాపురం, గిద్దలూరు, శ్రీశైలం, కనిగిరి వంటి ప్రాంతాల నుండి

వందలాది బస్సులే కాకుండా, ఇతర వాహనాలు కూడా ఈ రోడ్డు కూడా తిరుగుతుంటాయి. అంతేకాకుండా రామతీర్థం నుండి చీమకుర్తి గ్రానైట్ టన్నులకొద్ది నిత్యం వందలాది వాహనాలతో ఈ రోడ్డు గుండా తరలిస్తుంటారు. రామతీర్థం నుండి గ్రానైట్ డస్ట్, కంకర, సైజు రాళ్ల వాహనాలు కూడా ఈ రోడ్డు గుండానే వెళ్తుంటాయి. గత ప్రభుత్వ హాయం కాలంలో రామాయపట్నం మిగతా 2 లో ...

దేశాభివృద్ధికి యువత వెన్నుముక

కలెక్టర్ .పి.రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భారతదేశ అభివృద్ధికి యువతే వెన్నెముక అని జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు అన్నారు. యువతలోని శక్తి, మేధోసంపత్తి సమాజానికి ఎంతో ఉపయోగపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా యువజన వ్యవహారాల శాఖ స్టెప్ ఆధ్వర్యంలో శుక్రవారం క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువత నుంచి నూతన ఆవిష్కరణలు, ఆలోచనల కోసం సమాజం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ నూతన ఆలోచనలు, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించేందుకు యువతకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

మద్యం సేవించి బీచ్‌కు రావొద్దు

: ఎస్పీ ఉమామహేశ్వర్

3 లో..

జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వ
కక్షసాధింపు చర్యలు

కలెక్టరేట్ వద్ద ఏపీయూడబ్ల్యూజే నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వ అక్రమాలను, వైఫల్యాలను ఎండగడుతున్న జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు దిగుతోందని నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా అంతటా విలేకర్లు, జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేపట్టాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, వివిధ మీడియా ప్రతినిధులు, సాక్షి విలేకర్లు, సిబ్బంది కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారు ఖండించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే వారిపై ఏకంగా కేసులు నమోదుచేయడం సరికాదని విమర్శించారు. ఇలా అయితే భవిష్యత్‌లో జర్నలిస్టులు వార్తలు రాయలేరని, ప్రభుత్వం వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికారంగంలో ఎన్నడూ లేనివిధంగా సాక్షిఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డిని విచారణల పేరుతో పలు దఫాలుగా వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టుల హక్కులు పరిరక్షించాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తొలుత డీఆర్ఓ ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మిగతా 2 లో ...

ఇంటింటికి తాగునీరు

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల :

జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గ్రామీణ నీటి సరఫరా,పారిశుధ్య జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది.జల వనరుల ఆధారంగా ఇంటింటికి సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ అన్నారు.265 రెవెన్యూ గ్రామాలు ఉండగా 3.64 లక్షల కుటుంబాలు గ్రామీణ ప్రాంతంలో నివాసం ఉంటున్నాయన్నారు.ప్రస్తుతం 1.48 లక్షల గృహాలకు మాత్రమే కొళాయి కనెక్షన్లు ఉన్నాయని,మిగిలిన 2,15,808 గృహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి 4,493 కనెక్షన్లు ఇవ్వాలన్నారు.369 చిన్న చెరువులు ఉండగా, మధ్యస్తమైన చెరువులు 25 ఉన్నాయన్నారు. 5,083 చేతిపంపులు పనిచేస్తున్నాయన్నారు. తాగునీటి ప్రాజెక్టులు సమర్థంగా నిర్వహణ,పర్యవేక్షణకు జిల్లా, గ్రామీణ స్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు.2028 సంవత్సరం నాటికి తలసరి 55 లీటర్ల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కింద పనులు జరుగుతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ కింద 64 పనులు ఇప్పటి వరకు ప్రారంభించక పోతే సదరు ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.రెండు వారాల్లో పనులు ప్రారంభించాలన్నారు.రూ.167.48 కోట్లతో మంజూరు చేసిన 403 పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు.పురోగతిలో ఉన్న 277 పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జల వనరులను సంరక్షించు కోవడంలో భాగంగా పంట కుంటలు,నీటి కుంటలు, ఇంకుడు గుంటలు విరివిగా తొవ్వాలని సూచించారు.చెరువులు,పైపులైన్ల మరమ్మతుల కొరకు జిల్లా పరిషత్ నుంచి రూ.9.94కోట్ల నిధులు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓలను కలెక్టర్ కోరారు. మరమ్మతులకు నిధులు కేటాయిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు నేటి సరఫరా సజావుగా సాగుతుందని వివరించారు.ఇందు కొరకు తప్పనిసరిగా నిధుల కేటాయించాలన్నారు. ప్రస్తుతం 40 శాతమే కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలన్నారు. 79 అంగన్వాడి కేంద్రాలలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.28.4 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. వాడిన నీటిని శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు కొరకు అద్దంకి నియోజకవర్గంలోని మార్టూరు మండలం మార్టూరు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ఆశయం, ఆలోచన అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు రూ.30.14 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, ఆలోచన అని అన్నారు. అందులో భాగంగా పేద ప్రజలు అనారోగ్యం పాలై ఆసుపత్రి ఖర్చుల కోసం చాలా మంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరుగుచున్నదన్నారు. వారిలో కొండపి నియోజకవర్గ పరిధిలో 45 మందికి 30 లక్షల 14 వేల రూపాయలు మంజూరు కాగా, వారికి ఈ రోజు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 925 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 57 లక్షల 64 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అన్నీ రంగాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పౌరుని ఆరోగ్య పరిస్థితిని డిజిటలైజేషన్ చేసి సంజీవిని పథకం ద్వారా ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ 25 లక్షల రూపాయల వరకు ఇన్సురెన్స్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో వైద్య కళాశాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు మంత్రి అన్నారు. ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మద్దిపాడు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల స్థాయి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ వాక అరుణ అన్నారు శుక్రవారం మద్దిపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పంచాయతీలకు వీధి దీపాలు పరిష్కారానికి ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందని తెలిపారు. తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీలో ఆర్థిక సంఘం నిధులు 14 15 తో గ్రామ అభివృద్ధి చేయొచ్చని తెలిపారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. సీతారాంపురం సర్పంచ్ మండవ శివానంద రావు మాట్లాడుతూ సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. వెల్లంపల్లి ఎంపీటీసీ దుర్గ భవాని వెల్లంపల్లి సర్పంచ్ చిట్టి పోయిన అనిల్ కుమార్ యాదవ్ వాకా కోటిరెడ్డి బెజవాడ శ్రీరామ్ మూర్తి, బొమ్మల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భావితరాల కోసమే మురుగు నీరుశుద్ధి

విశాలాంధ్ర - గిద్దలూరు : భావితరాల కోసమే మురుగు నీటిని శుద్ధి చేసి భూగర్భ జలాల్లో కల్మషం లేని నీటిని తీసేందుకు ప్రయోజిత పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గోయెంకా అన్నారు. బద్వేల్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి జల కార్యక్రమ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో నిర్మాణం రూపుదిద్దుకుంటున్న మురుగునీటి శుద్ధి కార్యక్రమం వల్ల పట్టణంలో పారుతున్న మురుగునీటిని శుద్ధిచేసి మరల భూమిలోనికి ఇంకెలా వదిలి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దార్ అంజనేయ రెడ్డి మున్సిపల్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-మద్దిపాడు : దీపావళి పండక్కు లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మద్దిపాడు ఎస్ఐ సైదులు తెలిపారు. మందు గుండు సామాగ్రి తయారు చేసే కర్మగారాలను పరిశీలించినట్లు తెలిపారు దీపావళి లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. మద్దిపాడు నటరాజ కళా కేంద్రంలో దీపావళికి లైసెన్సులు దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో రిపోర్టులు పంపని అధికారులపై కేసులు నమోదు చేయాలి

-డీఆర్ఓను కోరిన దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు: ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిపోర్టులు పంపని తహశీల్దార్లపై విక్టిమైజేషన్ ఎట్ ది హ్యాండ్సఫ్ పబ్లిక్ సర్వెంట్ సెక్షన్ 7(2) ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చెయ్యాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసును కోరారు. శుక్రవారం నాగేంద్ర డీఆర్ఓను ఆయన చాంబర్లో కలిసి, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ గురించి చర్చించారు.

ఘనంగా గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే

విశాలాంధ్ర-పుల్లలచెరువు : విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్ సహకారంతో, యూనిసెఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమాన్ని పుల్లల చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం ప్రతి ఒక్కరి దినచర్యలో భాగమై ఉండాలని,40 నుంచి 50 శాతం అనారోగ్య సమస్యలు సరిగ్గా చేతులు కడుక్కోకపోవడం వల్లే వస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను దూరం పెట్టవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్ జస్టి రంగారావు గారు ముఖ్య అతిథిగా హాజరై, పిల్లల్లో పరిశుభ్రత అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ప్రభు, పుల్లల చెరువు సర్పంచ్ సర్పంచ్ బి. ఓబులు,హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. చివరగా హ్యాండ్‌వాష్ ప్రాముఖ్యతపై నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలి

ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డితో పాటు ఇతర పాత్రికేయులపై నమోదుచేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఏపియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎన్వీ. రమణ కోరారు. ఇటీవల సాక్షి పత్రికలో వచ్చిన పలు వార్తలపై ప్రభుత్వం పోలీసుల ద్వారా అక్రమంగా కేసులు నమోదు చేయించి సాక్షి కార్యాలయాల్లో సోదాలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో పలువురు ప్రింట్. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి సబ్‌కలెక్టర్ వెంకట సహదిత్ త్రివినాగ్కు వినపత్రం అందచేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాలకులకు ఎవరికైనా పత్రికల్లో వచ్చిన వార్తలు నచ్చకపోతే ఖండన ఇవ్వొచ్చని. అలా కాకుండా చట్టాన్ని తమ చేతుల్లోనికి తీసుకుంటూ పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదుచేయడం. పత్రికా కార్యాలయాల్లో సోదాలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన పత్రికా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ విధంగా కేసులు పెట్టి పాత్రికేయులను బెదిరింపులకు గురిచేయడం మంచిదికాదన్నారు. కార్యక్రమంలో సాక్షి ఆర్సి ఇన్చార్జి జీయల్ నరసింహారావు, సాక్షి టీవీ ప్రతినిధి బి మల్లికార్జునరావు, బి రామయోగయ్య. వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన పి నరేంద్ర, శేఖర్, బూదాల సురేష్, అనీల్ కుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చిన్నబాబు. దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కక్షసాధింపు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి వార్తలు రాయాలో పోలీసు వ్యవస్థ నిర్దేశించడం సరికాదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో జర్నలిస్టులు రాయలేరని అన్నారు. పత్రికా వ్యవస్థను కూల్చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. అధికారంలోకి వచ్చాక సాక్షి పత్రిక, మీడియాలపై కక్ష పూరితంగా చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. అక్రమ కేసులు నమోదుచేసి భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. జర్నలిస్టులపై నమోదుచేసిన అక్రమకేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒక పత్రిక ఎడిటర్‌ను, విలేకర్లపై విచారణ పేరుతో రకరకాలుగా ప్రశ్నలతో వేధిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరుమార్చుకోకపోతే జర్నలిస్టుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన

హెచ్చరించారు. ఒంగోలు ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ఉండేలా జర్నలిస్టులపై కేసులు పెడుతోందన్నారు.మనం చేసిందే రూలింగ్ అన్న విధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంగా కూటమి ప్రభుత్వం జర్నలిస్టులు గొంతునొక్కేలా చూడడం సరికాదన్నారు. ప్రజల పక్షాన నిలిస్తే తప్పు అన్న విధంగా కేసులు పెట్టడం సరికాదన్నారు.

రోడ్డెక్కాలంటే..భయం..భయం

(మొదటిపేజీ తరువాయి)

పోర్టు నిర్మాణానికి అనుమతించిన వాహనాల కన్నా రోజుకు వందలాది వాహనాలలో గ్రానైట్ డస్ట్, వ్యర్థ రాళ్లను ఈ రోడ్డు గుండానే తరలించారు. అయితే నేడు ఈ రోడ్డు అధిక వాహనాలు తిరిగిన కారణంగా శిథిలావస్థకు చేరింది. చిన్నపాటి బ్రిడ్జిల వద్ద నడిరోడ్లో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. అయినా వీటిని తిరిగి నిర్మించే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ప్రతిరోజు ఈ బ్రిడ్జిల వద్ద ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పలువురు వాహనదారులు గోతులలో పడి నిత్యం గాయాల పాలవుతూనే ఉన్నారు. అలాగే ప్రతిరోజు ఈ బ్రిడ్జిల వద్ద వాహనాలు గుద్దుకుంటూ, సైడ్ లో ఉన్న మురికి కాలువలోకి దూకుతున్నాయి. గ్రానైట్ రాళ్లు దొర్లుతుంటాయి. ఇక్కడ ప్రమాదాలు నిత్య కృత్యంగా మారుతున్నాయి. అయినప్పటికీ అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు.

గతంలో ప్రయత్నించినా.....

గతంలో సంతనూతలపాడు వద్ద ఉన్న తూములు శిథిలావస్థకు చేరినప్పుడు, దానిని పునర్ నిర్మించేందుకు అధికారులు కొంత ప్రయత్నం చేశారు. రోడ్డును దారి మళ్లించి, కొత్త బ్రిడ్జి వేసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో ఆ రోడ్డు కుండా ప్రయాణిస్తున్న దర్శి ఎమ్మెల్యే డైవర్షన్ రోడ్డు వల్ల ఇబ్బందిగా ఉందని, వెంటనే బ్రిడ్జిని తాత్కాలికంగా సరి చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో బ్రిడ్జి నిర్మాణం అక్కడే ఆగిపోయింది.

బ్రిడ్జి కింద ఇనుప దిమ్మిలు ఏర్పాటుచేసి కాలం సాగదీశారు. అయితే ప్రస్తుతం ఆ దిమ్మిలు కూడా శిథిలావస్థకు చేరాయి. బరువును భరించలేకపోవడంతో అక్కడ పెద్ద గొయ్యి ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి కర్నూల్ రోడ్ లో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలను వెంటనే శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-అర్ధవీడు : 25 శాతం సబ్సిడీలో శనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివ గంగ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. అర్ధవీడు మండలంలోని కాకర్ల, నాగులవరం గ్రామాల్లోని రైతులు సబ్సిడీలో శనగ విత్తనాలు తీసుకొనుటకు ముందుగా రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ పర్యవేక్షించి ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్న పై అధికారులకు తెలియజేసి తీర్చడం జరుగుతుంది. శనగ విత్తనములు పూర్తి ఖరీదు 7800 రూపాయలు 25 శాతం సబ్సిడీ 1950 రూపాయలు పోగా రైతు వాటాగా 5850 రూపాయలు ఒక క్వింటాకు కట్టవలసి ఉంటుందన్నారు. ఒక ఎకరానకు 40 కిలోల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు ఇస్తున్నట్లు తెలియజేశారు. కావలసినటువంటి రైతులు పొలం పాసు పుస్తకం జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్ ,ఫోన్ నెంబరు సంబంధిత దరఖాస్తు ఫారం తీసుకొని రైతు సేవా కేంద్రాల్లో ఉన్నటువంటి వీఎఎ దగ్గరికి వచ్చి మీ యొక్క రైతు వివరాలను ఆన్లైన్లో జతపరచుకోవాలని తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పార్టీ కార్యాలయంలో వివిధ రోగాలతో బాధపడుతున్న 33 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ.32 లక్షల విలువైన ఈ చెక్కులను అందుకున్న బాధితులు. సీఎం చంద్రబాబుతో పాటు ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

నల్లబ్యాడ్జిల ధరించి నిరసన

విశాలాంధ్ర -తాళ్లూరు:
ప్రభుత్వం గత 15 రోజు లుగా వైద్యుల సమస్యలపై స్పందించకుండా ఉంటే వైద్యులు లేక వైద్యశాలకు వస్తున్న రోగులు ఇబ్బందులకు గురవు తున్నారని తూర్పుగంగవరం పీహెచ్‌సీ హెచ్ఈఓ కె.చంద్రశేఖర్ బాబు ఆవేదన వ్యక్తం చేసారు. పీహెచ్‌సీ వద్ద శుక్రవారం వైద్య సిబ్బంది నల్ల రిబ్బర్లు ధరించి నిరసన తెలుపుతూ విధులకు హాజరు అయ్యారు. వైద్యుల న్యాయ బద్దమైన కోరికలు పీజీలో సీట్ల కేటాయింపు వంటి సమస్యలు ప్రజా ఆరోగ్యం దృష్ట్యా పరిష్కరించాలని కోరారు.

మంచినీటి ట్యాంకుల శుభ్రం

విశాలాంధ్ర -తాళ్లూరు: తాళ్లూరులో మంచి నీటి ట్యాంకులను శుక్రవారం పంచాయితీ కార్యదర్శి షేక్ షహనాజ్ బేగం శుభ్రం చేయించారు. పలు చోట్ల పాచి పేరుకు పోవటంతో గమనించిన సర్పంచి మేకల చార్లేస్ సర్జన్ ఆమె దృష్టికి తెచ్చారు. స్పందించిన అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం శుభ్రం చేయించారు. అదే విధంగా రజానగరం రోడ్‌లో సరియైన డ్రైనేజి లేక రోడ్డుపై కొద్దిపాటి వర్షం కురిసినా నీరు నిలబడి పోతున్నాయి. ఈ విషయం కూడ తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే పరిష్కారం చూపుతామని చెప్పారు.

మద్యం సేవించి బీచ్‌కు రావొద్దు

- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు
- ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల :
మద్యం సేవించి ఎవరూ కూడా సముద్రంలోకి దిగడానికి వీలులేదని,ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లోని పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా ప్రధానమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.పిడుగురాళ్ల నుండి వాడరేవు వరకు నిర్మిస్తున్న 167ఎ జాతీయ రహదారి పనులు త్వరలోనే పూర్తికానున్నాయని తెలిపారు. ఆ రహదారి అందుబాటులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వాడరేవు,రామాపురం బీచ్ తదితర సముద్రతీరాలకు వచ్చే అవకాశం ఉందన్నారు.అలాగే సూర్యలంక సముద్ర తీరంలో పర్యాటకంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.అదేవిధంగా నిజాంపట్నం వైపు నిర్మిస్తున్న రహదారి పూర్తయితే నిజాంపట్నం మండలంంలోని సముద్రతీరాలకు యాత్రికులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకొని, ఇటీవల చోటుచేసుకున్న విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా,రాబోయే రోజుల్లో సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భౌగోళికంగా చూసుకుంటే నిజాంపట్నం నుండి చిన్నగంజాం మండలం వరకు బాపట్ల జిల్లాకు విశాలమైన సముద్రతీరం ఉందని తెలిపారు.ఎక్కడపడితే అక్కడ యాత్రికులు సముద్రంలోకి దిగి స్నానాలు ఆచరించకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు.చీరాలలోని వాడరేవు నుండి చిన్నగంజాం మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం వరకు సుమారు 9 కిలోమీటర్ల సముద్రతీరం ఉందన్నారు.ఈ సముద్రతీరం వెంబడి రోడ్డు మార్గం ఉండడంతో యాత్రికులు వారికి నచ్చిన ప్రదేశంలో వాహనాలను ఆపి సముద్రంలో స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు.తద్వారా అనేకమంది ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయన్నారు.వీటిని కట్టడి చేయడానికి పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సముద్రతీరం వెంబడి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా కూడా మద్యం సేవించకుండా, మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు.తీరం వెంట లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లతో గజఈతగాళ్లు, మెరైన్,స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సముద్రతీరాల్లో నిఘా కోసం గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో పాటు మరికొన్ని నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి,దగ్గరలోనే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుని అక్కడి నుండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసి,స్థానికంగా ఉన్న రిసార్ట్స్, హోటల్స్‌లో బస చేసి సముద్ర తీరాల్లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వచ్చే యాత్రికులకు తగిన సూచనలు చేసి,సురక్షితమైన ప్రదేశాల్లో సముద్రంలోకి దిగి స్నానాలు ఆచరించే విధంగా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత రిసార్ట్స్,హోటల్స్ నిర్వాహకులపై ఉందన్నారు.ఈ నెల 22వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కానుండడంతో శని,ఆది,సోమ వారాల్లో వేకువజాము నుండే భక్తులు సముద్ర తీరాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.కనుక దానిని దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు,బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు,చీరాల డిఎస్పీ ఎం.డి మోయిన్,డిసిఆర్బి డిఎస్పీ బాల మురళీకృష్ణ,జిల్లా ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ,రేపల్లె రూరల్ సీఐ పి.సురేష్ బాబు,బాపట్ల రూరల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు,ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య,నిజాంపట్నం,అడవులదీవి,చీరాల రూరల్,చిన్నగంజాం ఎస్సైలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర - రేపల్లె :
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్లు,ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే అంతవరకు పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తమ సమస్యలను పరిష్కరించకపోతే నవంబర్ 3 నుండి తలపెట్టనున్న మున్సిపల్ సమ్మె విజయవంతంకై సన్నా హంకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు,ఏఐటీయూసీ కన్వీనర్ సింగం వాణిశ్రీ,ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కనిగంటి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రములోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్లలో,మున్సిపాలిటీలలోనూ గత రెండు సంవత్సరాలుగా చనిపోయిన కార్మికుల స్థానములో వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఔట్సోర్సింగ్ ద్వారా పనుల కల్పనలో జరుగుతున్న జాప్యాన్ని విడనాడాలని,మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు సంబంధించిన పెండింగ్ డిఎ తదితర బకాయిలను విడుదల చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సిని ప్రకటించాలని,అయ్యార్ 30 శాతం ఇవ్వాలని,కార్మికుల బ్యాంక్ అకౌంట్ నుండి యాక్సిస్ బ్యాంకు లోనికి జీతాలను మళ్లించుకోవాలన్నారు.కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని,2023 నాటి ప్రభుత్వములో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా సమ్మె కాలంలో చెల్లించవలసిన జీతాలను తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రేపల్లె మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మధుసూదనరావుకు సమ్మె నోటీసును మున్సిపల్ కార్మికులు,ఏఐటీయూసీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ సుబ్రహ్మణ్యం,వై.వేణు,జి.శివ పార్వతి,ఎస్.శివరామకృష్ణ, మండే శాంత కుమారి,పి.కోటయ్య,టి.శ్యామల,వై.పోతురాజు,టి.వెంకట రమణ,సుజాత,డి.అర్జున్ రావు,ఎస్.శ్రీనివాసరావు,ఎం.శంకర్,ముత్యాల లక్ష్మణరావు, వై.వెంకన్న,ఎస్.నాగరాజు,శీలం కోటయ్య తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నిలిచిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు విలీనం ప్రక్రియతో సేవలో నిలిచి పోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్లోని గ్రామీణ బ్యాంకులైన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, సప్తగిరి బ్యాంకు, చైతన్య గోదావరి బ్యాంకు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ వికాస్ బ్యాంకు, ఈ బ్యాంకులన్నీ విలీనమై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా మార్పు చెందాయి. ఈ తరుణంలో అక్టోబర్ 9 నుండి 13 వరకు సేవలు నిలిపివేస్తున్నట్లు సంబంధిత బ్యాంక్ అధికారులు పత్రికా ప్రకటనలో విడుదల చేశారు. దీంతో మూడు రోజులపాటు బ్యాంకు సేవలు పూర్తిగా నిలిచి పోయాయి. అనంతరం మరో మూడు రోజులు గడిచినప్పటికీ పూర్తిస్థాయిలో సేవలు పునరుద్ధరణ జరగలేదు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో బ్యాంకులో యూపీఏ సేవలు నిలిచిపోవడంతో సంబంధిత ఖాతాదారులు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. అర్జెంటు సమయాల్లో బ్యాంకు వద్దకు వెళ్లి నగదు తీసుకుంటున్నారు. నగదు రహిత సేవలు నిలిచిపోవడంతో డిజిటల్ లావా దేవీలు చెల్లింపులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి త్వరిత గతిన సేవలు పునరుద్దించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

పత్రిక కథనాలపై ప్రభుత్వాలు హుందాతనాన్ని ప్రదర్శించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పత్రికల్లో వ్రాసే వార్త కథనాలను వాస్తవమైనవో కాదో సమీక్షించుకొని వాటిపై సరైన నిర్ణయాలు తీసుకొని హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ప్రభుత్వాలు ఇలా వాస్తవ కథనాలను ప్రచురించిన దినపత్రిక సంపాదకులపై పోలీసులతో వేధింపులకు గురి చేయడం సరైన విధానం కాదని యర్రగొండపాలెం నియోజకవర్గ విలేకరులు మండి పడ్డారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వాలు చేయడం వలన ప్రజాస్వామ్యంలోని పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు విధించడ మేనని వాపోయారు. వీటికి తగిన మూల్యం ప్రభుత్వం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తాళ్లతో చేతులకు సంకెళ్లు బిగించుకొని, నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మండల తహాశీల్దార్ కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం డిటి విజయభాస్కర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.

కూటమి ప్రభుత్వ కుతంత్రాలను ఎండకట్టాలి

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ

విశాలాంధ్ర - వెలిగండ్ల : కుటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు వైద్యవిద్య అందకుండా చేయాలన్న సీఎం చంద్రబాబు కుతంత్రాలను అడ్డుకోవాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా శుక్రవారం వెలిగండ్ల మండలంలోని మోటుపల్లి గ్రామంలో వైసీపీ పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన రచ్చబండ నిర్వహించారు. ముందుగా వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రం సహకారంతో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల స్థాపనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.రాజ్యాంగం ప్రకారం ప్రజలకు విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు.సంపద సృష్టిస్తానంటూ అన్ని ప్రైవేటీకరిం చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు జడ్పిటిసి జిల్లా అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ.25 లక్షల విలువైన చికిత్సను కార్పొరేట్ ఆస్పత్రుల ద్వారా అందేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారాని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అటకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అనంతరం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు.పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, పల్నాటి భాస్కర్ రెడ్డి, గూడూరీ అనిల్ బాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సయ్యద్ హమీద్, గాలి తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, అయినకోట రంగయ్య, గోన జేమ్స్, తమ్మనేని శివరామిరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, గంజి పరమేశ్వర్ రెడ్డి,బొబ్బ వెంకటరెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కేలం శేఖర్ రెడ్డి, పాప బత్తునీ నాగేశ్వరరావు, నంబుల అడివయ్య, గిద్ద బ్రహ్మయ్య, దోకుపర్తి సిద్దు, రాయల బ్రహ్మం, సంగటి బాబు,కటుకూరి చిన పేరయ్య, షేక్ కమల్ వలి, సోము బాలచౌడా రెడ్డి, గాలి వెంకటేశ్వర్ రెడ్డి, సర్ను రమణయ్య, మల్లెబోయిన తిరుపతయ్య, ఎర్రజల విష్ణు, కొల్లెబోయిన గురువయ్య పాల్గొన్నారు.

25 శాతం రాయితీతో జేజి-11 శనగ విత్తనాలు రిజిస్ట్రేషన్

వ్యవసాయ అధికారి పి.జ్యోష్ణ దేవి

విశాలాంధ్ర - తర్లుపాడు : తర్లుపాడు మండలానికి రబి 2025-26 సంవత్సరం పప్పు శనగ రకం జేజి-11,200 క్వింటాలను కేటాయించినట్లు తర్లుపాడు మండల వ్యవసాయ అధికారి పి జోష్ణ దేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రధానంగా తర్లుపాడు,సీతనాగులవరం రెవెన్యూ గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో శనగ పంట విత్తనాలు నమోదు ప్రక్రియను శనివారం నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఒక్కొక్క రైతుకు ఎకరాకు 40 కేజీల చొప్పున, గరిష్టంగా 5 ఎకరాలకు 200 కేజీల వరకు ఇవ్వబడునని చెప్పారు.క్వింటా పూర్తి ఖరీదు 7800 రూపాయలని,ప్రభుత్వ రాయితీ 1950 రూపాయలు వస్తుందని, రైతు 5850 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. విత్తనాలు కావలిసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ లింక్ అయిన మొబైల్,ఫోన్ పే యాప్ ఉన్న మొబైల్ తీసుకుని సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

ఓటర్ల వివరాల జాబితా సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : బిఎల్‌వోలు మ్యాచింగ్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బిఎల్ఓలతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం 2002లో ఉన్న ఓటర్ల జాబితాలో ఉన్నవారు అందరూ 2025 ఓటర్ల జాబితాలో ఎంతమంది ఉన్నారో గుర్తించాలని, వీరిలో చనిపోయిన వారు ఎంతమంది, వలస వెళ్లిన వారు ఎంతమంది, ఉద్యోగరీత్యా వివిధ దేశాలకు, వివిధ రాష్ట్రాలకు వెళ్లినవారు ఎంతమంది ఉన్నారో గుర్తించి పూర్తి నివేదికను తహసీల్దార్ కార్యాలయంలో అంద జేయాలన్నారు. మండలంలో 44 వేల 144 మంది గాను 23 సంవత్సరాల కాలంలో 19 వేల049 మంది ఓటర్లు లేరని గుర్తించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పిసీపల్లి : మండల కేంద్రమైన పెద అలవలపాడు రామాపురం అంగన్వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సిడిపిఓ సరోజినీ ఎంపీడీవో జీవీ కృష్ణారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు గర్భిణీలకు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శిరీష గాలెమ్మ ఆయాలు మాధవి ఆనంది ఉన్నారు.

పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

ఎంపీడీవో జీవీ కృష్ణారావు

విశాలాంధ్ర-పిసీపల్లి : పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద అలవలపాడు ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఉండడంతో ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

పాఠశాల రోడ్డుపై గుంతలు పూడ్చిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కుకంబాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వెళ్లే దారి గుంతలు పడి నీరు ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్షాకాలం ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ విషయం స్థానిక గ్రామ టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ రమణయ్య దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన గొల్ల వీరబాబు గుంతలు పూడిపించి పాఠశాలకు దారి వసతి కల్పించారు. దాతలను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

తగ్గించిన జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల ఏపి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు తగ్గించిన జివిస్టిపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వము వివిధ రకాల వస్తువులపై తగ్గిన ధరల గురించి వివరించారు. విద్యార్థులు మీ తల్లిదండ్రులకు తగ్గించిన జీఎస్టీపై తెలియజేయాలని వారికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్‌డి శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీను, రఘు, శ్రీలత, శాంతకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ప్రదర్శన

విశాలాంధ్ర-గిద్దలూరు : సుప్రీంకోర్ట్ ప్రధాన న్యామూర్తి బి.ఆర్. గావాయిపై దాడి ఆత్మ గౌరవాన్ని పోగొట్టేలా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శించారు. శుక్రవారం దళిత ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన చేసి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ గిద్దలూరు ఇన్చార్జి కొండేపోగు దేవ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దాడి దళిత పిడిత వర్గాల ప్రజలను మనో వేదనకు గురించేసిందాన్నారు. దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునః రావుతాం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు కొమ్ముసూరి వెంకటేశ్వర్లు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పందిటి రజిని కుమార్ గుర్రం దానియేలు చెరుకుపల్లి లక్ష్మయ్య నాయకులు బొమ్ము యిర్మీయా (బాలు) చందాల కాశయ్య చందాల చిన్న కాశయ్య దార మారయ్య గుర్రం ప్రసాద్ కొమ్మునూరి ఓబయ్య గార్లపాటి రాజు దుగ్గెపోగు రామయ్య దాసరి కృపయ్య కొమ్మునూరి వీరయ్య గుర్రం జయరావు సామాజికవేత పెరికే జయరావు, యువనాయకులు సిరివెళ్ల ఆంథోనీ (విజయ్)పందిటి ఏదిద్య సగినాల అశ్విని సందాల బాబు పెరికే కుమార్ పందిటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ నిరసన కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతగుంట్ల జయ కుమార్ శేషం బక్కయ్యల ఆధ్వర్యంలో పొదిలి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు వేల్పుల సురేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల నెహెమ్యా బాబు,, కరాటపు ఐజక్ భూదాల బెంజిమెన్ టీఆఫ్రిస్, రేగలగడ్డ ఎమ్మార్పీఎస్ నాయకులు భూదాల ప్రసాదులు మండల కేంద్రమైన కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని శిక్షించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు.

సుప్రీం సీజేఐపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర - సంతమాగులూరు : భారత ప్రధాన న్యాయమూర్తి దళిత సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై బూటు విసిరి దాడియత్నానికి పాల్పడిన న్యాయ వాదిని అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంతమాగులూరు మండలం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు చేతబూని,నల్ల రిబ్బన్లు ధరించి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం జడ్జి గవాయిపై దాడి హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు. అలాగే ఈ దాడి వెనుక ఉన్న కుట్రలపై విచారణ కమిటీ వేసి,చర్యలు తీసు కోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కె. రవిబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండల అధ్యక్షుడు పల్లెపాగు మహేంద్ర మాదిగ, పాతమాగులూరు సర్పంచ్ జి్రా విజయబాబు

మాదిగ,సంఘం నాయకులు లక్కపోగు వెంకట రావు మాదిగ,జయకృష్ణ మాదిగ,చిరుగురి పెద్దబ్బా యి మాదిగ,అమృతపూడి కరుణాకర్ మాదిగ, చింతపల్లి సునీల్ మాదిగ,పేరుపోగు ఏసుబాబు మాదిగ,జిర్రా నాగేశ్వరావు మాదిగ,బూదాల సతీష్ మాదిగ,మీరావలి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర - అద్దంకి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ గవాయ్‌పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీ ఎస్ నాయకులు పాలు పోగు సుబ్బారావు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అద్దంకిలో నల్ల జెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి భారత రాజ్యాంగ పైదాడిగా ఆయన అభివర్ణించారు. దీని వెనుక ఉన్న కుట్రలను వెలికి తీసి విచారణ కమిటీ ఏర్పాటు చేయా లన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీచరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మున్నంగి పౌలు మాదిగ,శోభన్ బాబు,అనిల్, దావీదు,యాకోబు పాల్గొన్నారు.

నేడు మండల ప్రజావేదిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సంతమాగులూరు మండలం పరిధిలోని 20 పంచాయతీల్లో సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు పూర్తి చేసినట్లు ఎంపీడీవో జ్యోతిర్మయి,ఏపీవో బాలకృష్ణ నాయక్ శుక్రవారం తెలిపారు. అందులో భాగంగా ఆ బృందం వారు గుర్తించిన పలు అంశాలపై శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : టి.ఆర్.సి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో గత నెల రోజులుగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో బెంగళూరుకు చెందిన ఉన్నతి వారి ఆధ్వర్యంలో యూనిట్స్ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఆంగ్లభాషపై పట్టు,జీవన నైపుణ్యాలు,నైతిక విలువలు, ఇంట ర్వ్యూలు,డిబేట్,పబ్లిక్ స్పీకింగ్,పర్సనాలిటీ డెవలప్మెంట్,జనరల్ సైకాలజీ లపై ట్రైనర్,చేంజ్ మేకర్ కే.కృష్ణారెడ్డి విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యా ర్థులకు ఎంతో ఉపయోగకరమైన విషయాలు తెలుసుకున్నారని వీటి ద్వారా జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఈ శిక్షణ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం అధికారిగా ఏ.శ్రీనివాసరావు,జి.శివ సుబ్రహ్మణ్యం, వై.అర్జున్‌రావు,కే.దివ్య,ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

పందుల బెడద నుండి కాపాడండి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె - ఇసుకపల్లి 17,18, వార్డుల్లో గత కొన్ని రోజులుగా పందులు గుంపులు గుంపులుగా గృహాల్లోకి,రైస్ మిల్‌లోని ధాన్యం గోతాలను పగలగొట్టి, హోటల్స్‌లోనికి,గార్డెన్స్‌లోకి చొరబడి ఇంటి పెరట్లోని మొక్కలు, వస్తువులను,తిను బండారాలను నాశనం చేస్తు కలుషితం చేస్తూ న్నాయని ఇసుకపల్లికి చెందిన శ్రీపతి మరికొందరు గృహస్తులు,వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం జ్వరాలు, జలుబుల వ్యాధులతో బాధపడుతుంటే ఈ పందుల దాడికి పిల్లలు,వృద్ధులు బెంబే లెత్తుతున్నారని ఇసుక పల్లి కాలనీవాసులు వివరిస్తున్నారు. పందుల యజమానులకు మీ పందులను కట్టివేసి గృహాల్లోనికి, హోటల్స్‌లోనికి రానివ్వకుండా చూడాలని అనేకసార్లు చెప్పినా వారు పెడచెవిన పెడుతున్నారని విచార వ్యక్తం చేశారు. ఈ పందుల దాడులను అరికట్టాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

మంత్రి చొరవతో రోడ్లు అభివృద్ధి

- బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో రేపల్లె నియోజక వర్గంలో రహదా రుల అభివృద్ధి పనులు ఊపందు కున్నాయని బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్య క్షులు పచ్చపట్ల గంగరాజు అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ మంత్రి అనగాని చొరవతో రేపల్లె నియోజకవర్గంలోని రహదారుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. అందుకుగాను రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రేపల్లె-తుమ్మల,గంగడిపాలెం డబుల్ లైన్ రోడ్ విస్తరణకు కేంద్రం సీఆర్ఐఎఫ్ నిధుల కింద రూ.49 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. అదేవిధంగా బండికాయలమోటు,పోటుమెరక గౌడపాలెం,పిల్లలవారిపాలెం గ్రామాలకు కొత్త రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. అలాగే వీరంకివారి పాలెం-రాజోలు,రేపల్లె-నిజాంపట్నం,ఉప్పుడి రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. టీడీపీ నేత అనగాని శివప్రసాద్,జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య తరఫున మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని నందిరాజు తోట నుండి జిబిసి రోడ్డుకి వెళ్ళు కనెక్టివిటీ రోడ్డును రూ.60 లక్షల వ్యయంతో నిర్మించడానికి నందిరాజుతోట శివాలయం దగ్గర ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శంకుస్థాపన చేశారు. అనంతరం నందిరాజుతోట గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ప్రాంగ ణంలో మొక్కలు నాటి ఆ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్

నారాయణ,బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ న్నారాయణ,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులకు పంపి త్వరితగతిన అర్జీలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 90 అర్జీలు రాగా పెన్షన్స్ కోసం 20 అర్జీలు ఇళ్ళ స్థలాల కోసం 65 అర్జీలు ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తెదేపా చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ రావు,జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్,కౌన్సిలర్ సత్యానందం,నాగలక్ష్మి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఉద్యమ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణను రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఇంఛార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజలతో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవపున్నా రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను తెగుళ్ళ నుండి కాపాడుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుతం వరి పంట 60 నుండి 80 రోజుల దశలో ఉన్నదని ఇప్పుడున్న వాతావరణ పరిస్థితు లకు పైరును చీడపీడలు ఆశించే అవకాశం ఉన్నది కనుక రైతులు ఎప్పటికప్పుడు పురుగులు,తెగుళ్ళ ఉధృతిని గమనించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. శుక్రవారం ఆరెపల్లి,తూర్పుపాలెం గ్రామాలలో పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ క్షేత్ర పర్యటనలో వ్యవసాయ విస్తరణాధికారి తూము ప్రేమ కుమార్,గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే టీడీపీ ప్రజా గ్రీవెన్స్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె టీడీపీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి వివిధ సమస్యలపై పలు అర్జీలు స్వీకరించారు. వీటిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మంత్రి సహాయకులు ఎం.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత సంచాలకులు మోర్ల సుబ్బారావు,నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు బొర్రా సూర్యరాజు, 17వ వార్డు ఇంచార్జ్ తాడిపత్రి మల్లికార్జున రావు,వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, కారుమూరు గ్రామ టిడిపి నాయకులు బసవరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా 'పులిపాటి'

విశాలాంధ్ర - పర్చూరు : వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా పులిపాటి అరుణ్ కిరణ్ నియామకం జరిగింది. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగా నాగార్జున ఉత్తర్వులతో పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గాదె మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో పులిపాటి అరుణ్ కిరణ్ బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మైలా చిన్న నాగేశ్వరరావు, కురాకులఇసాక్,కట్టా రత్న రాజు,గోపతోటి బాబురావు, తలకాయల కోటి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కారంచేడు : న్యాయమూర్తిపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లజెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించి కారంచేడు తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం మండల తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైన బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కారంచేడు మండల అధ్యక్షుడు గానుగపాటి సురేంద్ర మాదిగ,రవితేజ మాదిగ,తేళ్ళ పుల్లారాజు మాదిగ,తెళ్ళ ఎరువకా మాదిగ,నాగరాజు మాదిగ,జాషువా మాదిగ,రవీంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తన కంపెనీపై చర్యలు చేపట్టాలని నిరసన

విశాలాంధ్ర- కొల్లూరు : ఖరీఫ్ సాగుకు నాశిరకం విత్తనాలు సరఫరా చేసి రైతుల కష్టాన్ని దోచుకున్న విత్తన కంపెనీపై చర్యలు చేపట్టాలని రైతులు ఆందోళనకు దిగారు. శుక్రవారం కొల్లూరులో మండలపరిధిలోని అనంతవరంకు చెందిన రైతులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతవరంకు చెందిన రైతులు ఈ ఖరీఫ్‌లో భాగంగా ఎన్ఆర్ఐ విత్తన కంపెనీకి చెందిన బీపీటీ 5204 వరి రకం విత్తనాలు సుమారు 500 ఎకరాలలో సాగు చేశారు. అయితే పంట ముందుగానే తాలు కంకులు ఈనడంతో గత పది రోజుల క్రితం రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆసమయంలోనే కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖాధికారులు పంటను పరిశీలించి తాలు వరి కంకులు వచ్చిన మాట వాస్తవమేనని నిర్ధారించి ఈనెల 15 లోపు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో శుక్రవారం కొల్లూరు పోలీసు స్టేషన్ వద్ద రేపల్లె రహదారిపై విత్తన కంపెనీకి చెందిన విత్తన సంచులతో నిరసన తెలిపారు. తొలుత మండల వ్యవసాయ శాఖాధికారి నరేంద్రబాబుకు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళతామని ఆయన తెలపడంతో సంతృప్తి చెందని రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బాధిత రైతులు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, నాగరాజు, సుబ్బారావులు పాల్గొన్నారు.

పచ్చదనం,పరిశుభ్రతకు కృషి చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాలలో పచ్చదనంతో కూడిన పరిశుభ్రతకు డ్వాక్రా మహిళా సంఘాలు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. థీమ్-5,క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల డ్వాక్రా మహిళా సంఘాలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని చెప్పారు. గ్రామాలలో పరిశుభ్రత, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు,మొక్కల నాటకం,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై మహిళా సంఘాలు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ఇంచార్జ్ ఏవో టి.లక్ష్మీకాంతమ్మ,పంచాయతీ కార్యదర్శులు మోడీ శ్రీనివాస రావు,స్రవంతి,శివలీల,సిరాజ్,విఓఏలు,యానిమేటర్లు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న సమాచార హక్కు చట్టం

- చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి
- ఉద్యోగుస్తులపై అదనపు భారం
- ఆదాయం వనరులు మార్చుకుంటున్న వైనం



విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం,జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం రూపొందించిన సమాచార హక్కు చట్టం ప్రస్తుతం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. 2005 సెప్టెంబర్ 12వ తేదీన ప్రారంభమైన ఈ చట్టం భారతదేశ పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనితీరును తెలుసుకునేందుకు రూపొందించిన చట్టం. తద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడమే కాకుండా ఉద్యోగులు ఏదైనా తప్పు చేయాలంటే భయపడే పరిస్థితి వస్తుందని ఈ చట్టం రూపొందించబడింది. దీని ద్వారా అనేక మంది మేధావులు ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసి ప్రజలకు తెలియ జేయడమే కాకుండా అవినీతికి పాల్పడిన అధికారులపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ చట్టం పరిస్థితి అన్యాయంగా తయారయింది. కొంతమంది అక్రమార్కులు ఈ చట్టాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని ఉద్యోగులను అనవసర ప్రశ్నలతో వేధిస్తూ వారి వద్ద నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా కార్యాలయంలో ఇబ్బందులు ఎదురైన లేక అక్రమాల జరుగుతున్నాయన్న సమాచారాన్ని వెలికి తీయడానికి ఉపయోగించాల్సిన ఈచట్టం ప్రస్తుతం పక్కదారి పట్టింది. ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఎన్నుకొని వాటిపై సమాచార హక్కు చట్టాన్ని ప్రయోగిస్తూ ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనికి ఉదాహరణగా మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఎన్నో సమాచారకు చట్టం సంబంధించిన అర్జీలు దాఖలు అయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం అధికారులకు ఉద్యోగస్తులకు ఊపిరి సలపని పనులు కేటాయిస్తూ పంచాయతీ కార్యాలయంలో అయితే స్వచ్ఛభారత్-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహింపజేస్తూ ఉద్యోగస్తులకు అదనపు భారాన్ని మోపుతున్నాయి. దీనికి తోడు ఈ సమాచార హక్కు చట్టం కింద వచ్చిన హద్దులకు సమాధానం ఇచ్చేందుకు కూడా సమయం దొరకటం లేదు. దీనితో ఆ అర్జీదారులు ఈ ఉద్యోగస్తులతో బేరాలకు దిగుతున్నారు. వాళ్ళు అడిగే సమాచారం సమయానికి అందించలేక వాళ్ళు అడిగినంత డబ్బును ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇది అదునుగా వారు మరో శాఖపై ఈ సమాచార హక్కు చట్టాన్ని ప్రయోగించి వారి దగ్గర కూడా డబ్బులు డిమాండ్ చేస్తూ దీనిని ఒక వృత్తిగా ఆదాయం వనరుగా మార్చుకుంటున్నారు. ఎంతో ఉన్నత భావాలతో దేశాన్ని,పరిపాలనను పారదర్శకంగా నిర్వహించాలన్న సదుద్దేశంతో ఏర్పాటు చేసినవి చట్టం ఈ విధంగా కొంతమందికి ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ఉపయోగపడుతుంది. ఉదాహరణకు ఈ జిల్లాతో ఈ ప్రాంతంతో ఈ కార్యాలయంతో సంబంధం లేని వ్యక్తులు కూడా ఇక్కడ సమాచారం కోసం అర్జీలు దాఖలు చేస్తున్నారు. పాలకులు,ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి ఈ చట్టాన్ని గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఏది నిజమైన అర్జీనో ఎవరు ఎందుకు అడుగుతున్నారనే దానిపై స్పష్టత తీసుకొని సమాచారాన్ని ఇచ్చే విధంగా చట్టాన్ని మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వహించేందుకు ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితులు దాపురిస్తాయి. ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేసేందుకు.కావలసిన విధివిధానాలను కొత్తగా రూపకల్పన చేయకపోతే ముందు ముందు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు,రూ.8వేల జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్, సెషన్స్ జడ్జి ఎ.భారతి శుక్రవారం తీర్పు ఇచ్చారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సంతమాగులూరు ఎస్టీ కాలనీకి చెందిన రావూరి వెంకట నారాయణ,అంకమ్మ భార్యభర్తలు. వారికి ఒక కుమారుడు ఉన్నారు. కొన్నాళ్లు తర్వాత ఆమె అతని వదిలి వెళ్లింది. మృతురాలు రావూరి మరియమ్మకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె కూడా తన భర్తతో విడిపోయింది. ఈ నేపథ్యంలో మూడేళ్ల క్రితం నారాయణ, మరియమ్మలకు వివాహమైంది. కొన్నాళ్లు పాటు వారి కాపురం సజావుగా సాగింది. వారి జీవితాల్లోకి అనుమానం అనే పెనుభూతం నారాయణను ఆవహించింది. తన భార్య మరియమ్మపై అక్రమ సంబంధం మోపీ నిత్యం గొడవ పడుతూ బెదిరింపులకు పాల్పడేవాడు. ఈక్రమంలో 2021 డిసెంబర్ 31న నారాయణ తన భార్య మరియమ్మ ఇంట్లో లేకపోవడంతో తన అనుమానాలకు మరింత బలం చేకూరింది. కోపోద్రిక్తుడైన నారాయణ భార్య ఇంటికి రాగానే అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా

కత్తితో ఆమెపై దాడి చేశాడు. మరియమ్మ తప్పించుకు వెళ్లి ఇంటి బయట పడిపోయింది. అయినప్పటికీ నారాయణ మరోసారి ఆమె శరీరంపై కత్తిపోట్లు పొడిచాడు. మరియమ్మ మృతదేహాన్ని గ్రామ శివారులో ఉన్న పంట కాలువలో పడవేసి జారుకున్నాడు. అక్కడి నుంచి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజే ప్రోగ్రాం వద్దకు చేరుకున్నాడు. నారాయణ ప్రవర్తనలో తేడా గమనించిన అల్లుడు రాచూరి ప్రసన్న, మరికొందరు అతడిని అడగ్గా తన భార్యను హత్య చేసినట్లు తెలిపాడు. అంతేకాకుండా వారిని ఘటనాస్థలికి తీసుకెళ్లి మరియమ్మ మృతదేహాన్ని చూపించి పరారయ్యాడు. ప్రసన్న ఫిర్యాదు మేరకు అప్పటి సంతమాగులూరు పీఎస్ ఎస్సై శివన్నారాయణరావు కేసు నమోదు చేయగా, అద్దంకి సీఐ రాజేష్ దర్యాప్తు చేపట్టారు. ముద్దాయి నారాయణను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఒంగోలు కోర్టులో కేసు విచారణకు రాగ,బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాలు మేరకు డీఎస్పీ రామాంజనేయులు పర్యవేక్షణలో సంతమాగులూరు సీఐ కె. వెంకట్రావు,ఎస్సై ఎం.పట్టాభిరామయ్య సమక్షంలో జిల్లా కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాఘవరావు,సంతమాగులూరు కానిస్టేబుల్ శ్రీను సాక్షులను సరైన రీతిలో సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వసుంధర,ప్రశాంత కుమారి కోర్టులో వాదనలు వినిపించారు. నిందితుడు నారాయణపై మోపబడిన నేరాన్ని సాక్షాధారాలతో నిరూపించారు. ఈ కేసులో వాదోపవాదాలు పరిశీలించిన జడ్జి భారతి నిందితుడు నారాయణకు జీవిథ ఖైదు విధించడంతో పాటు రూ.8వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన సంతమాగులూరు సీఐ, ఎస్సై, కోర్టు కానిస్టేబుళ్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

మాణిక్యరావు శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : మాజీ ఎమ్మెల్సీ ఎం.జె మాణిక్యరావు శతజయంతి వేడుకలు శుక్రవారం స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు అధ్యక్షత వహించగా,విశిష్ట అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు హాజరయ్యారు. ముందుగా ఎం.జె. మాణిక్యరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శతజయంతి సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలు,నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎం.జె మాణిక్యరావు కుమారుడు విజయ్ కుమార్,ఏసీ కాలేజ్ (గుంటూరు) ప్రిన్సిపల్ మోజెస్, సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్,విద్య కాలేజ్ డైరెక్టర్ ప్రకాష్ రావు పూర్ణచంద్రరావు,రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు,సిహెచ్ చలపతిరావు, మహేష్ ప్రమీల రాణి,వెంకటేశ్వరరెడ్డి,డిసి విద్యాసాగర్,విస్తర్ల విజ్ఞాన్ కుమార్,మూకిరి రత్నశేఖర్, సోమయ్య శాస్త్రి,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచారి,నీలం శామ్యూల్ మోజెస్,కట్ట రాజ్ వినయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు బీజేపీకి మద్దతు ఉపసంహరించుకోవాలి

కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు: నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నరేంద్ర మోడీని ప్రజలు క్షమించరని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గం ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ అన్నారు. ఓట్లదొంగ గద్దె దిగు అనే నినాదంతో ప్రజల మద్దతు కోరుతూ కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కొండేపి టంగుటూరు మండలాల్లోని కే ఉప్పలపాడు నిడమానూరు మర్లపాడు గ్రామాలలో జరిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోడ్ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా కొండేపి నియోజకవర్గంలో తాము ప్రజల మద్దతు కోరుతున్నామని ప్రజలు కూడా నరేంద్ర మోడీ పట్ల విసిగి వేసారి పోయి ఉన్నారని కేవలం దొంగ ఓట్లు లక్షలలో చేర్చుకొని తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమంలో దేశ ప్రజలను ఆకర్షించారని రాబోవు రోజుల్లో నరేంద్ర మోడీకి గద్దు కాలమే అని రేపు బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి దుందుభి మోగిస్తుందని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వైయస్ షర్మిలారెడ్డి నేతృత్వంలో బలపడబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ వల్ల రాష్ట్రానికి ఏ ప్రయోజనం కలగడం లేదు కాబట్టి చంద్రబాబు కూడా బిజెపికి మద్దతు ఉపసంహరించాలని సతీష్ కోరారు. సంతకాల సేకరణలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం బిజెపి పట్టు కోల్పోతుంది అన్న చెప్పడానికి ఇదే నిదర్శనం అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాకర్లపూడి వేణు గోపాల్ రావు,సుమంత్ చౌదరి, టంగుటూరు మండల నాయకులు గంగుల పోలయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ షాపింగ్ సండడి,మన మేళ- మన సండడి కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి గతంలో ఉన్న ధర జీఎస్టీ తగ్గిన తర్వాత ధర మధ్య వ్యత్యాసాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో 5,12,18,28 శాతం జీఎస్టీ శ్లాబులు ఉండగా ప్రస్తుతం 5,18 శాతం శ్లాబులు అమలులో వచ్చాయన్నారు. ఈ సంస్కరణల ద్వారా కొన్ని వస్తువులపై పన్ను పూర్తిగా రద్దుచేయగా,మరికొన్నింటిపై తగ్గించారన్నారు. పండుగ సమయంలో అన్ని వర్గాల వారికి ఇది ఊరట కలిగించిందన్నారు. ఈ మేరకు కొనుగోళ్లు కూడా పెరిగినట్లు చెప్పారు. కొనుగోళ్లదారులు కార్లు,ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.గ్లోరియా,తాసిల్దార్ షేక్ సలీమా,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని తిమ్మసముద్రం గ్రామ సమీప పొలాల్లో పేకాట శిబిరంపై ఎస్సై రజియా సుల్తానా వారి సిబ్బంది తో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి రూ.10110 సీజ్ చేశారు . అలాగే 6 మోటర్ బైక్లు రెండు సెల్ ఫోన్లు అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఏఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది హరికృష్ణ, నారాయణ, సురేష్ రెడ్డి, రెహమాన్ ఉన్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు సోదరుడు రమణయ్య, కృష్ణవేణి ల కుమార్తె శిరీష కు అనంతపురం టౌన్ కు చెందిన పూల సూర్యనారాయణ అరుణమ్మల కుమారుడు వెంకట్ తరుణ్ తో శుక్రవారం స్థానిక వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో నిశ్చితార్థ తాంబూలాల స్వీకరణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రాములు, టౌన్ అధ్యక్షులు సయ్యద్. అమీర్ బాబు, కోడిగుంపల నాయిబ్ రసూల్, తడికమల్ల సుబ్బారావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన సిద్దెల మేరీ భర్త అచ్చయ్య ప్రేగు పూత సంబంధిత సమస్యతో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. ఈ వైద్య ఖర్చులకు సహాయంగా ప్రభుత్వం మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం మేరీకి అందజేశారు. పుల్లలచెరువు టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్, ఎంపీటీసీ పెద్దింటి వెంగయ్య పాల్గొన్నారు.

ఉపాధిలో అవకతవకలు వెలుగులోకి వచ్చేనా..!

అక్రమాలపై అదవిపాలెం,వెల్లలచెరువులో నిలదీత

నేడు మండల ప్రజావేదిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డగా సంతమాగులూరు మండలం నిలుస్తోంది. ఈనెల 7 నుంచి 17వ తేదీ వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు పర్యటించి,గ్రామసభలు నిర్వహించి నప్పటికీ వాస్తవాలు ఏమాత్రం వెలుగు చూడని పరిస్థితి ఏర్పడింది. నెల క్రితమే సోషల్ ఆడిట్ జరగాల్సి ఉండగా వాయిదా పడుతూ వచ్చింది. ఈ ఆలస్యానికి కారణాలు ఉపాధి పనుల్లో భారీ మొత్తంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని సమాచారం.

- అదవిపాలెం,వెల్లలచెరువులో నిలదీత : ఉపాధి పనులు కల్పనలో,పని చేసిన కూలీలకు నగదు చెల్లింపులపై అదవిపాలెం,వెల్లలచెరువు గ్రామాల్లో ఉన్న కూలీలు సంబంధించిన అధికారులు,క్షేత్ర సహాయకులను నిలదీశారు. అంతేకాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు వినతిపత్రం రూపంలో ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం పాతమాగులూరులో జరిగిన గ్రామసభలోనూ చనిపోయిన వారికి మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. ఇటీవల కాలంలో బల్లికురవ మండలంలో ఉపాధి పనులపై బహిరంగంగా జరిగిన ప్రజావేదికలో రూ.3కోట్ల మేర అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అవినీతికి పాల్పడిన వారిపై వేటు కూడా పడింది. శనివారం సంతమాగులూరు మండల కేంద్రంలో జరగనున్న ప్రజావేదికలో వాస్తవాలు బహిర్గతం అవుతాయా లేదానేది వేచిచూడాల్సిందే.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : విద్యార్థులు ఉపాధ్యాయులు చూపిన బాటలో పయనించాలని పుల్లలచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకట ప్రభుజీ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వై.శ్రీనివాసరెడ్డి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. శ్రీనివాసరెడ్డి ని సాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.వెంకట ప్రభు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి మంచి మనసుతో విద్యను అందిస్తారన్నారు. విద్యాకమిటీ చైర్మన్ కె.కృష్ణయ్య మాట్లాడుతూ 2014లో ఈ పాఠశాలకు వచ్చిన తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి రోజుకు 8 గంటలపాటు 9 ,10 తరగతి పిల్లలకు విద్యానందించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రీనివాసరెడ్డి చేసిన కృషి ప్రసంశనీయ మన్నారు. ఆయన బదిలీపై వెళ్లడం బాధాక రమన్నారు. పాఠశాలనుండి ఐదు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారన్నారు. ఎంఈవో మహ్మద్ ఖాసీం,విద్యాకమిటీ చైర్మన్ కృష్ణయ్యమండల టిడిపి కన్వీనర్ పయ్యావులప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని పుల్లల చెరువు-1, ఐటీవరం, రాచకొండ, గంగవరం, ముటుకుల, మర్రివేముల గ్రామాల సచివాలయాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండటంతో పంటల ఈ-క్రాప్ నమోదు పూర్తిగా నిలిచిపోయింది. మేము పంటలు వేసి నెలలు అవుతున్నా, ఇప్పటికీ నమోదు జరగలేదు. ఈ నెల 25వ తేదీతో ఈ-క్రాప్ నమోదు గడువు ముగియనుండటంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది.

గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: డిల్లీలోని పార్లమెంట్ భవనంలోని కమిటీ హాల్ లో ఒంగోలు గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రాంతాలలో జనగణన ప్రమాణాలు నిర్వచించడంపై, ఢిల్లీ పట్టణంలో ప్రభుత్వ భూములు కేటాయింపు పై ఏర్పాటు చేసిన సమావేశంలో గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోండి

విశాలాంధ్ర-చీమకుర్తి : లేఅవుట్లు రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ 23-10-2025న ముగుస్తున్నందున లే ఔట్ లో యజమానులు ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరించు కోవాల్సిందిగా చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారంలో కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలిపారు. చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 52 అక్రమ లేఅవుట్లు ఉన్నాయని వాటిలో 30 లే అవుట్లను క్రమబద్ధ కరించామని ఇంకా 22 వివిధ దశలో ఉన్నాయని ఇంకా చేయించుకునే వాళ్ళు ఉన్నట్లయితే వెంటనే అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. గడువులోగా అక్రమ లే ఔట్లను క్రమబద్ధీకరించు కోలేనటువంటి వారిపై చర్యలు తీసుకో బడతాయని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలియజేశారు.

బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ కరిచేటి వెంకటేశ్వర్లు ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌత్రపు రాఘవరావు మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకుల్ విచ్చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ మేరకు బీసీ రక్షణ చట్టం కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సమావేశం ఉద్దేశించి కోరారు. స్థానిక సంస్థల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం గతంలో 23 శాతం నుండి దాదాపు 50శాతం పెంచాలని రౌండ్ టేబుల్ బీసీ సంఘాల సంయుక్తంగా కోరటం జరిగింది. ఈ సమావేశానికి పిన్నికి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కరేటి మోహన్ కుమార్,బత్తుల వెంకటరమణ, మల్లికార్జునరావు, దగ్గు సిద్దయ్య,పోకూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

వృత్తి విద్య ద్వారా స్వయం ఉపాధి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వృత్తి విద్య ద్వారా భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే వీలు ఉంటుందని గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.కవిత అన్నారు.శుక్రవారం వృత్తి విద్యలో భాగంగా నిర్వహించిన ఇండస్ట్రియల్ విజిట్ సందర్భంగా బ్యూటీ అండ్ వెల్నెస్ ట్రేడ్ విద్యార్థులు అను తేజ బ్యూటీ పార్లర్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఫేషియల్,హెయిర్ స్టైల్, మేకప్,పెడిక్యూర్,మేని క్యూర్ వంటి వివిధ బ్యూటీ సేవలపై అవగాహన కల్పించారు.విద్యార్థులలో చిన్ననాటి నుండే నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలపై ప్రేరణ కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వృత్తివిద్య ఉపాధ్యాయురాలు జై.శ్రీవిద్య అన్నారు. వృత్తి విద్యా సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలసిన పీసీఆర్ అండ్ పిఓఏ యాక్ట్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పిసిఆర్ అండ్ పిఓఏ యాక్ట్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జిల్లా పరిధిలో అనుసరించవలసిన ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, 1989 అమలు స్థితి,బాధితుల పునరావాసం,న్యాయ సహాయం వంటి అంశాలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా క్యాలెండర్ రూపొందించమని తెలిపారు. బాధితులకు న్యాయం అందించడంలో జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : న్యాయమూర్తి గవాయిపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి నాయకులు డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ వద్ద ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి నాయకులు నిరసన వ్యక్తం చేసి తదనంతరం తహసీల్దార్ సలీమాకి గవాయిపై దాడి చేసిన దోషులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ హాజరై గవాయి మీద దాడి చేసిన దోషిని తక్షణమే అరెస్టు చేయాలని దాడి వెనుక ఉన్న కుట్రను చేదించి,దోషులు ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు తాళ్లూరి రాజేష్,నియోజకవర్గ నాయకులు తగరపు రవి,మండల నాయకులు మల్లవరపు గాంధీ,పట్టణ నాయకులు బెజవాడ సునీల్,గుడిపాటి శ్రీను,మట్లపూడి నరేష్,మాసిపోగు సింహాద్రి,బెజవాడ విజయ్,తెల్ల ఏసుపాదం,తగరపు రాముడు,తగరపు మరియదాసు, రామస్వామి,ఏలియా, చిన్నా,యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజల అవసరాలకు ఇసుక కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులకు సూచించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లాలో అందుబాటులో గల ఇసుక రీచ్ వివరాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మైనింగ్ శాఖ అధికారిని ఆరా తీశారు.జిల్లాలో గాజుల లంక-1, గాజులు లంక -2,ఓలేరు ఇసుక రీచ్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని,ఓలేరు ఇసుక రిచ్‌పై కోర్టు కేసు పెండింగ్ ఉన్నందున ఆ రీచ్ నుండి ఇసుక సరఫరా నిలిపివేయడమైనదని మైనింగ్ శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో ప్రజల అవసరాలకు గాజులంక ఇసుక రీచ్ నుండి మాత్రమే ఇసుక సరఫరా చేయబడుతుందని, వర్షాకాలం దృష్ట్యా భట్టిప్రోలు,గాజులంక స్టాక్ పాయింట్లలో 61,720 మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేయడమైనదని,ఇప్పటి వరకు 46,564 మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలకు సరఫరా చేయడమైనదని, 15,156 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉన్నదని,సుమారు రోజుకు 200 మెట్రిక్ టన్నుల ఇసుక గాజులంక స్టాక్ పాయింట్ నుండి సరఫరా చేస్తున్నట్లు,ఇసుక సుమారు రెండు నెలల వరకు సరిపోతుందని మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.వర్షాకాలం పూర్తవుతున్నందున జిల్లాలో కొత్త రీచ్‌ల కోసం అన్వేషించాలని,ఓలేరు రీచ్‌పై ఉన్న కోర్టు కేసును త్వరగా పూర్తిచేసుకుని అందుబాటులోనికి తెచ్చుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాలో కృష్ణా నది తీర ప్రాంతం కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో సర్వేనెంబర్ 507లో 24,900 హెక్టార్ లలో 3,73,500 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ కొరకు ఎస్ఐఎసికి నివేదికలు పంపినట్లు వారి నుండి అనుమతులు వచ్చిన వెంటనే జువ్వలపాలెం ఇసుకరీచ్ అందుబాటులోకి వస్తుందని మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు.ప్రతి ఇసుక రీచ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ఆయన అధికారులను ఆరా తీశారు.సీసీ కెమెరాలు లేనిచో వారం రోజుల్లో అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆ సీసీ కెమెరాలు వివరాలను పోలీస్ శాఖ అందజేయాలని ఆయన తెలిపారు.చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఇసుక సరఫరా చేసే వాహనాల రిజిస్ట్రేషన్,జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలని ఆర్టీవోకు తెలిపారు. ఇసుక సరఫరాలో ప్రజల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచారం సంతృప్తికరంగా లేదని ఈ విషయమే తగు జాగ్రత్తలు తీసుకోవాలని మైనింగ్ అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, గనుల శాఖ సహాయ సంచాలకులు రామచంద్ర, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి,చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన

విశాలాంధ్ర - వేమూరు : మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పట్ల వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ తెలియజేశారు.శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎం.ఎన్.ఏఆర్ సిహెచ్ అనే కార్యక్రమంపై ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జరీనా పర్వీన్ మాట్లాడుతూ యుక్త వయసులో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను ఎవరి ద్వారా అయితే పరిష్కారం అవుతుందో వారి ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు.మరీ ముఖ్యంగా చిన్న వయసులో గర్భిణీ రావడం వలన తల్లి బిడ్డ ఎదుర్కొనే సమస్యలు చాలా ఉన్నాయని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచిగా డెలివరీ చేసి ఇంటికి పంపించడం జరిగింది అని చెప్పారు.బాల్య వివాహాలు చేయడం వలన లేదా బాల్య వివాహం చేసుకున్న అడ పిల్లలు ఇబ్బందులు గురవుతున్నరని తహసీల్దార్ సుశీల తెలియజేశారు.ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి అంగన్వాడీ సమతుల్య ఆహారం గర్భిణీలు బాలింతలు తీసుకొని లబ్ది పొందాలని తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్ మాట్లాడుతూ బాలింతలకు గర్భిణీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారని అందుకు అంగన్వాడీ వర్కర్స్,ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పున్నారావు,చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ యన్.శ్రీనివాస్ రావు,అంగన్వాడీ వర్కర్లు ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

విశాలాంధ్ర - వేమూరు : ప్రభుత్వం నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రైవేటీకరణ రద్దు చేయాలని వేమూరు మండల వైసీపీ కన్వీనర్ దాది సుబ్బారావు డిమాండ్ చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపడుతున్న సంతకాల సేకరణలో భాగంగా శుక్రవారం మండలంలోని వెల్లబాడు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందన్నారు.చంద్రబాబునాయుడు ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు.ఇందుకోసం పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలంటూ ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారని,ఈ సంతకాలను సేకరించి గవర్నర్‌కు అందిస్తార న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహనరావు, మండల పరిశీలకులు గ్రామ సర్పంచ్ యల్లబాటి బుల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు వందనం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు చెకుముకి పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - సంతమాగులూరు : జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యంతో చెకుముకి (సైన్స్ సంబరాలు) పోటీలు శనివారం ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు ఆ సంఘం సంతమాగులూరు మండలం ప్రధాన కార్యదర్శులు వి.వి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో చవిటిపాలెం, సంతమాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు డేవిడ్,సుధారాణి,టీచర్లు చేతుల మీదుగా గోడ పత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ శనివారం నుంచి ప్రారంభమయ్యే చెకుముకి పోటీల్లో సంతమాగులూరు మండలంలోని 9 జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 500 మందికి పైగా విద్యార్థులు (8,9,10వ తరగతి) హాజరు కానున్నారని తెలిపారు. నవంబరు 1న మండలం, 23న జిల్లా,డిసెంబర్ 12,13,14వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

శిధిలావస్థలో తరగతి గదులు



విశాలాంధ్ర - జె.పంగులూరు : మండ లంలోని చందలూరు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న రెండు తరగతి గదులను శుక్రవారం ఏపీసీ నాగిరెడ్డి,సమగ్ర శిక్షా ఈఈ నాగజ్యోతి సంయుక్తంగా పరిశీలించారు.అక్కడ రెండు తరగతి గదులు పూర్తిగా శిధిలావస్థ స్థితిలో ఉన్నవని నిర్ధా రించారు. త్వరలోనే వాటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయిస్తామని తెలిపారు.